
# నవ్వితే నవ్వండి!



\- సేకరణ : వాసంతి మాఘుపు.

## ఇష్టమైన పుస్తకం!

కొంతమంది పత్రికా విలేఖరులు ఒక రచయిత్రిని ఇంటర్వ్యూ చేస్తున్నారు.

**విలేఖరి** : వసంతలక్ష్మిగారూ! మీకు ఇష్టమైన పుస్తకం ఏమిటండి?

**రచయిత్రి** : మా ఆయన చెక్ పుస్తకం! (అని నాలిక్కరుచుకుంది.)

## బాంబు!

**ఓ వ్యక్తి** : (పోలీసు అధికారితో) ఆఫీసర్! మా తోటలో బాంబుంది!!

**పోలీస్ అధికారి** : కంగారు పడకండి! 72 గంటలలో ఎవరూ దానిని పోగొట్టుకున్నట్లు ఫిర్యాదు చెయ్యకపోతే మీరే ఉంచుకోవచ్చు.

*** *** ***

## పుట్టినరోజు కానుక!

అమెరికాలో ఓ తండ్రి-కొడుకుల సంభాషణ:

**తండ్రి** : Son, What do you want for your birthday?

**కొడుకు** : Not much Dad; Just a radio with sports car around it.

(వాస్తవానికి దగ్గరలో ఉండాలని ఆంగ్లములో ఇవ్వడం జరిగింది.)

*** *** ***

ఇద్దరు విద్యార్థుల సంభాషణ :

**మొదటి విద్యార్థి** : మా నాన్న చాలా పెద్దవాడు తెలుసా?

**రెండవ విద్యార్థి** : ఎందుకు?

**మొదటి విద్యార్థి** : మనం చరిత్రలో చదువుకుంటున్నది, వాళ్ళకి కరెంటు అఫైర్స్‌లో ఉండేదట!

*** *** ***

## బ్లాక్ కాఫీ!

ఇండియా నుండి వచ్చిన ఓ పెద్దాయన అమెరికాలోని ఓ హోటల్లో కాఫీ ఆర్డర్ చేసాడు.

**వెయిటర్** : అయ్యా! black కాఫీనా?

**పెద్దాయన** : ఇంకా ఏ ఏ రంగులలో దొరుకుతుందేంటి?

**వెయిటర్** : ?!?

## ఉద్యోగం

**మేనేజరు** : నా దగ్గర ఉద్యోగం ఇవ్వడానికి లేదు. నాకు పెద్దగా సహాయం అవసరం లేదు.

**అప్లికెంట్** : అలా అయితే నాకంటే మంచి ఉద్యోగి మీకు దొరకడం కష్టం! ఎందుకంటే నేను ఎవరికీ పెద్దగా ఉపయోగపడే పనులు చెయ్యను!!

*** *** ***

**మొదటి వ్యక్తి** : మాలో ఎవరూ చెయ్యలేని పని నువ్వు ఏమైనా చెయ్యగలవా?

**రెండవ వ్యక్తి** : ఓ! నా చేతి రాతను నేను చదవగలను.

**మిగిలిన వారు** : 

*** *** ***

ఓ ఇద్దరు దొంగల సంభాషణ :

**మొదటి దొంగ** : నీ చేతికి ఏమయ్యింది?

**రెండవ దొంగ** : అదో పెద్ద కథలే!

**మొదటి దొంగ** : ఏమయ్యిందో చెప్పు. చూస్తే చాలా బాధ పడుతున్నట్లున్నావు.

**రెండవ దొంగ** : నిన్న రాత్రి దొంగ తనానికని ఒక ఇంటికి వెళ్ళాను.

**మొదటి దొంగ** : వెళితే?

**రెండవ దొంగ** : మారు తాళంతో తలుపు తెరిచి లోపలికి వెళ్ళాను. నగలు, డబ్బు అన్నీ సర్దుకున్నాను.

**మొదటి దొంగ** : మరి ఏమయ్యింది?

**రెండవ దొంగ** : ఇంక బయటికి వెళ్ళిపోదామనుకున్న సమయానికి, తలుపు ఎవరో తెరుస్తున్న శబ్దము అయ్యింది. గబగబ దాగుందామని ఒకసారి చుట్టూ చూసాను.

**మొదటి దొంగ** : ఏమీ కనబడలేదా?

**రెండవ దొంగ** : కనబడకేం? బేషుగ్గా ఓ కిటికీ కనబడింది. దానికి ఊచలు లేకుండా దాగునేటందుకు సౌకర్యంగా అనిపించింది. వెంటనే అవతలి వైపుకి దూకి క్రింద పడకుండా గట్టిగా కిటికీని పట్టుకున్నాను.

**మొదటి దొంగ** : మరి ఆ వచ్చిన వ్యక్తి చూసాడా?

**రెండవ దొంగ** : చూడలేదు. కాని, కిటికి తలుపులు ముయ్యడం మరిచిపోయానని అనుకుంటూ, తలుపులను గట్టిగా వేసే ప్రయత్నం చేసాడు. పడకపోయేసరికి మరింత గట్టిగా వేసాడు.

**మొదటి దొంగ** : అయ్యో! బాధతో వదిలేసావా? మరి వంటిమీద దెబ్బలు ఏమీ తగిలినట్లు అనిపించడం లేదు. నువ్వు చాలా అదృష్టవంతుడివే! లేకపోతే పైనుండి పడితే నీకేమయ్యేదో!

**రెండవ దొంగ** : నేనూ అలాగే అనుకున్నాను. తీరా చూస్తే నేను నేలకి 6 అంగులాల పైన ఉన్నాను.

*ఈసారికి ఇంతే! మళ్ళీ వచ్చే సంచికలో మరికొన్ని!!*